# ఋణం

పెద్దింటి విజయలక్ష్మి

శేఖరం యింట్లోకి అడుగు పెట్టడం, సీతాపతిగారికి దగ్గుతెర ప్రారంభమవటమూ - రెండూ ఒకేసారి జరిగాయి.

ఆఫీసులో ఎన్నో కష్ట విష్కురాలు భరించి, దీపాలు పెట్టే వేళకి, చిటికెడు మనశ్శాంతి కోరుతూ యిల్లు చేరే మామూలు గుమస్తా అతను! కానీ, ఎక్కడవున్నా, ఆ మనశ్శాంతి దొరకక ఆవేదనతో అగాధాలను చేరుకున్న మనస్సైపోయింది శేఖరానిది!


సీతాపతిగారు ఎవరోకాదు. శేఖరానికి రక్తాన్ని పంచి యిచ్చి, ప్రాణం పోసిన అతని తండ్రి. ఆయనకు యీ సుస్తీ యీనాటిది కాదు. నాలుగైదు నెలలు వయిన్నుంది!

కానీ కన్న తండ్రి బాధలో వరిగి పోతుంటే వుండవలసిన ఆ రా ట మూ ఆవేదనా లేదు శేఖరంలో. ఒకవైపు తండ్రి దగ్గుతుంటే. "యీ బాధ నేను భరించ లేను" అన్నట్టుగా నుదురు చిట్లిస్తున్నాడు. అంటే తండ్రి బాధ ననుభవిస్తుంటే, అతని మనసు కరగటంలేదు. జాలిపుట్టటం లేదు. మంచి మందు లిప్పించి, ఆయన బాధను మాపి, ఆరోగ్యవంతుణ్ణి చేయాలన్న తపన కలగటం లేదు. దానికి బదులుగా నిర్లక్ష్యం. "చేసిన పా పా ం కు అనుభ విస్తున్నాడు మానవుడు" అని అదోరకమైన కచ్చ. "ఎంత తొందరగా ఆ ప్రాణం పోతే అంత తొందరగా తనకు మోక్షం చిక్కు తుందన్న" ఎదురుచూపు! ఇవి. యివే అతని హృదయంలో ఎల్లవేళలా ప్రజ్వరిల్లేది ఈ అసహజత్వానికి కారణం— అదో పెద్ద కథ!

నాలుగేళ్ల బాబుని బుజాన వేసుకుని, అతనికి ఎదురైంది శాంత.

వడలి, తల్లి భుజంమీద తలవాల్చి, నీరసంగా పడుకునున్న బాబుని చూశాడు శేఖరం.

"ఏమిటి శాంతా. బాబు కేమైంది? అలా వున్నాడేంటి?" ఆరాట మంటే అది! అది పాఠం నేర్పినట్టు నేర్చటానికి వీలు కానిది. అనుకోకుండా హృదయంలో నుంచి పుట్టుకురావాలి. అందుకు దోహదంగా ప్రేమ, అనురాగం, అనుబంధం వుండాలి. ఇవి ఒకదాన్ని ఒకటి అంటిపెట్టుకున్నచోటే హృదయం చలిస్తుంది. లేకుంటే బండ బారి పోతుంది.



"ఊఁ, కొంత నలత జేసింది" అర్థాంగిగా ఆమె ధర్మమన్నట్టు పరిస్థితిని తేలిక పఱచింది కానీ తనకు వెచ్చగా తగులు తున్న బాబుని తలుచుకుని, "బిడ్డకు ఎంత జ్వరం వచ్చిందో" అని ఆమె హృదయం తల్లడిల్లిపోతూంది.

శేఖరం బాబు ఒళ్లు ముట్టుకుచూశాడు అతని హృదయం ద్రవీభవించే కాక తగిలింది అతని చేతికి. చిట్లించిన ఆ నుదుటిమీద భారమైన ముడుతలు పడ్డాయి.

"అరె, యింత జ్వరంగా వుంటె కాస్త అంటావు! డాక్టరు దగ్గరకు తీసు కెళ్లానా?" అంటూ, బాబుని ఆమె చేతు ల్లోనుంచి తీసుకున్నాడు, ఆదుర్దాగా.

"లేదింకా. ఉండండి కాఫీ తెస్తాను. తర్వాత ఆలోచిద్దాం" అంటూ, భర్తకు తెలియకుండ కన్నీళ్లు ఒత్తుకుంటూ, వంటింట్లోకి వెళ్లింది శాంత. ఆమెకు తమ అసహాయతకు లోలోన కుములు కోవటం బాగా అలవాటైపోయింది!

బాబుని భుజాన వేసుకుని, ఆలోచిస్తూ అటు యిటు తిరుగుతున్నాడు శేఖరం.

గదిలో ముసలాయన అలసిపోయి, ఆయాస పడుతున్నాడు. "కొంచెం యీ వేడినీళ్లు త్రాగండి" అంటూంది సీతమ్మ —ఆయన భార్య!

ఇవతలున్న శేఖరానికి వద్దనుకున్నా, అన్నీ తెలుస్తూనే వున్నాయి కానీ, అతనికి వాళ్ల ఆరాటం చికాకుగా వుంది! ఆ గది గుమ్మం దాకనైనావెళ్లి, ఆ ముసలాళ్ల బాధేమిటో తెలుసుకోవాలని లేదతనికి!

తలంటె ప్రాణం యిచ్చే శేఖరం ఆ తల్లి తండ్రి కోసం ఆరాట పడుతుంటే, ఆమెను ఆదరించలేదు! పైకి మౌనం వహించినా, మనసులో కోపించు కుంటాడు! మళ్లా ఆ నుదుటి 'కథ' మారిపోతూం టుంది.

కొడుకు వచ్చిన అలికిడి పసిగట్టిన సీతమ్మ, గది నుండి బయటికి వచ్చింది. అతని రాక కోసమే ఆమె కూడ యిందాకటి నుంచీ ఎదురు చూస్తూంది. వేయికళ్లతో!

"వచ్చావా బాబూ, మీ నాన్నకు దగ్గు ఎక్కువైందిరా. కాస్త, మంచి వైద్యుడికి చూపించి, మంచి మందు కొనిపెడతావా నాయనా"

కొడుక్కి చెప్పినంత మాత్రానే తన ఆశ ఫలించి నట్టుగా, యిప్పటి దాకా పడుతున్న ఆవేదన కాస్త తేలికైనట్టు వుంది సీతమ్మగార్కి!

భుజాన బాబుని వీపు నిమురుతూ, తల్లినే నిశితంగా చూశాడు శేఖరం.

ఆమె దీన వదనం అతనిలో జాలిని రేపింది.

ఆమె పడ్డ శ్రమ, అతని ధర్మాన్ని గుర్తు చేస్తూంది!

కానీ, ఒక్క క్షణం. ఒకే ఒక్క క్షణం! మనసు మారిపోయింది. తన దేహానికి వేడిగా తగులుతున్న బాబు, "నాన్నా"అంటున్నాడు. తనకు కర్తవ్యాన్ని బోధిస్తున్నాడు.

సీతమ్మ కొడుకు మాట కోసం, అతన్నే ఆశగా చూస్తూ నిలుచుంది. కానీ యీ విషయంలో శేఖరం తల్లిని మొదటి నుంచీ నిర్లక్ష్యం చేస్తున్నాడు. పరిస్థితులూ అలా వస్తున్నాయి.

"అమ్మా, బాబుకి జ్వరంగా వుంది చూశావా" అని తల్లిని ప్రశ్నించాడు.

"అవున్రా నాయనా. యిందాకటి మంచీ శాంత వాడితో, నేను మీ నాన్నతో వరిగిపోతున్నామురా. ఇద్దర్నీ మంచి డాక్టరు దగ్గర చూపెట్టి, మంచి మందిప్పించు బాబూ" అంటూ, నిట్టూరుస్తూ, మళ్ళా 'ఆ' గదిలోకి వెళ్లింది సీతమ్మ.

ఆమెనే చూస్తూ నిలుచున్నాడు శేఖరం.

"కాఫీ తీసుకోండి" అన్న శాంత మాటలకి యిహంలోకి వచ్చాడు.

బాబుని శాంత అందుకుంది. కాఫీ తాగుతున్న శేఖరం ఆలోచిస్తున్నాడు.

"అమ్మకు ఆయనంటె యింకా యీ ఆరాట మెందుకు?! అసలెలా ఆయనమీది మమకారాన్ని చంపుకోలేక పోతూంది. ఆ రోజుల్లో ఆయనపెట్టిన ఆరడి ఒకటా, రెండా ఇవన్నీ అనుక్షణం తనకు మెదడు లోనే వుంటాయి గదా. అసలు అమ్మకు అవెప్పుడూ గుర్తురావా? వచ్చినా, వాటిని లక్ష్యపెట్టదా? ఎలా? వుండగలుగుతుందీ విధంగా?"

కప్పులో కాఫీ అయిపోయినా, ఆ కప్పింకా అతని నోటి దగ్గరే వుంది!

ముసలాయన దగ్గుతున్నాడు ఆ దగ్గు మళ్ళా శేఖరాన్ని ప్రస్తుతంలోకి తెచ్చింది. ఇటు తిరిగాడు.

సీతమ్మ వేడి కాఫీతో, ఆయన గదిలోకి పరుగులాంటి నడకతో వెళుతూంది. ఇలాటి వాటికి తానెప్పుడూ ఆంక్షలు విధించలేదు. కానీ, "పిచ్చిది!" అని, తల్లిని చూసి హేళనగా నవ్వుకున్నాడు,

"అబ్బాయి వచ్చాడా?" దగ్గు మధ్య నుంచి, ముసలాయన పలికిన పలుకులు కూడ శేఖరం చెవిలో పడ్డాయి.

"ఆఁ. వచ్చాడు. మీకు మంచి మందు లిప్పిస్తానన్నాడు" మాటల్తో ఆయన్ను మభ్యపెట్టేస్తూంది సీతమ్మ. ఇటు తండ్రికి కొడుకుపట్ల, కొడుక్కి తండ్రి పట్ల ప్రేమవాహిని ప్రవహించటానికి వారధిగా అయిందామె!

ఈసారి ఆశ్చర్యపోయాడు శేఖరం.


"నాన్నా" అని. ఆ కన్నతండ్రిని నోరారా పిలవలేదు తను! ప్రత్యక్షంగా అతనివల్ల నరకాన్ని చూసిన మనిషి, యీవిడిలా తపించిపోవటమా! ఒక్కనాడన్నా భార్యని భార్యగా చూశాడా ఆమానవుడు, ఆమె కివ్వాల్సిన గౌరవం యిచ్చాడా. ఎందుకీమె యిలా ప్రాకులాడుతూంది? ఇదేనా సృష్టి వైపరీత్యమంటె!" అనుకున్నాడు శేఖరం. అమ్మని ఆదరించని ఆ తండ్రంటే ఏహ్యం శేఖరానికి.


శాంత బాబుని వుయ్యాల్లో వూపు తూంది.

"శాంతా, వెళ్లి త్వరగా తెములు. బాబుని డాక్టరు దగ్గరకు తీసుకు పోదాం.

తన బాధ్యత గుర్తుకొచ్చినట్టుగా, భార్యని పంపి తానాపని అందుకున్నాడు.

"ఈ పసివాడు తన రక్తం పంచుకు పుట్టినవాడు. ఇప్పుడు తండ్రిగా వీడికి చేయవలసినవన్నీ తాను చేస్తే, రేపు తనని వాడు ఆదుకుంటాడు. వృద్ధాప్యంలో తలి దండ్రుల్ని పిల్లలు కరుణతో ప్రేమగా చూడాలంటే వాళ్లకి నేడే తాము ఆ జ్ఞానాన్ని బోధించాలి. అంటె తమ విధి తాము సక్ర మంగా నెరవేర్చాలి. ఎందులోనూ వాళ్లకి లోటు తెలియనీయకూడదు. 'నాకోసం మా నాన్న ఎంత కష్టపడ్డాడు' అన్న పశ్చాత్తాపం తనగురించి ఆ పసివాని హృదయంలో లేవాలి. తండ్రి కొడుకుల మధ్య అనుబంధం





వ్యాపారంలో పెట్టుబడి లాంటిది. వస్తే మొచ్చినా తట్టుకునే శక్తి వుండి నిలదొక్కుకోవాలి. అలాగే ఎన్ని కష్టాలొచ్చినా వాళ్ళిద్దరి మధ్య వుండవలసిన ప్రేమానురాగాలు గట్టిగా నిలిచి పోవాలి దానికేం చేయాలి? ముందు తండ్రన్నవాడు తన బిడ్డలకోసం పాటుపడి తీరాలి. వాళ్ల అవసరాలు న్యాయమైన వారి కోరికలు తప్పక తీర్చాలి. ఆప్యాయత పంచి యివ్వాలి. అండదండగా నిలవాలి

హూఁ యివన్నీ చేయలేదు కాబట్టే ఈ ముసలోడు నేడు కొడుకు అనుగ్రహాన్ని పొందలేక పోతున్నాడు. కానీ, కానీ- తాను యీ తండ్రి కొడుగ్గా వుండ కూడదు. తన బిడ్డకు నిజమైన తండ్రిగా నిలవాలి. ఎంత ఖర్చయినాసరే, తన బాబు కోసం తాను గడించాలి. వాణ్ణి గొప్పవాణ్ణి చేయాలి.

సుదీర్ఘమైన ఆలోచనలో పడిన శేఖరం బాబు నిద్రపోయాడని గమనించేలేదు.

"డాక్టరు దగ్గరకు వెళ్దామని, బాబుని నిద్రపుచ్చారా" అన్న శాంత మాట విని, వుయ్యాల్లో బాబుని చూశాడు.

జ్వరంలో హాయిగా నిద్రపోతున్నా దీనంగా కనిపించాడు.

గదిలో ముసలాయన, రొప్పుతూ, రొజుతూ వున్నాడు.

"బాబు శేఖరం" అని పిలుస్తున్నాడేమో కూడా! కానీ, అది శేఖరం చెవులకెక్కలేదు.

"అమ్మా ఆయన దగ్గుకి బాబు లేస్తాడేమో, తలుపులు మూస్తాను"

### ఋణం

అంటూ ఆ గది తలుపులు మూసి వచ్చాడు.

సీతమ్మ హృదయానికి కూడ మూతలు పడ్డట్టు, మనో భారంతో వో నిట్టూర్పు విడిచింది. నిర్జీవంగా చూశారు సీతాపతి!

ఇటు భర్తనీ కాదన నేరదు; అటు కొడుకునీ వదులుకోనేరదు. జరిగిన దాన్నే పదేపదే గుర్తు చేసుకుంటూ, ఏ నాడూ ఆప్యాయత కనబరచని తండ్రిని ప్రేమించ లేని కొడుకుని, ఆ ధోరణి నుంచి మార్చ నేరదు.

ఎన్ని అన్యాయాలూ, అకృత్యాలు చేసి, తనని హింసించించినా, బంధమన్నది ఏర్పడ్డాక, ఆ మనిషి బలహీనతలో వున్నప్పుడు ఆదుకోక తప్పదని భర్తని వదులుకోనేరదు-సీతమ్మ!

కోరలు పీకేసిన పాములా, సుస్తీతో మంచం పడ్డాడు సీతాపతి. వో చేయీ, వో కాలూ, స్వాధీనం తప్పాయి. డబ్బంతా హరించుకపోయి, ఒంట్లో జవసత్వాలు పుడిగిన తర్వాత, తాను చేరదీసిన జల్సారాయుళ్లు తనని కాదు పొమ్మన్నారు. సర్వస్వం అనుకున్న 'ఆమె' అన్యాయం చేసింది. (సీతాపతి దృష్టిలో) మెల్లిగా కనువిప్పు కలిగి కట్టుకున్న భార్య పాదాల దగ్గరకు చేరాడు. అయినా తాను జీవితంలో విలువైన వెంత పోగొట్టుకున్నాడో, యీనాడు రోజు రోజుకీ కొంత కొంత తెలుసుకుని, లోలోన కుమిలిపోయినా లాభం లేదు.

కాళ్లమీద పడ్డ భర్తని, సీతమ్మ కాదన లేక పోయింది. పైగా ఆమె మాంగల్యాన్ని ఒకసారి కళ్లకద్దుకుని, భర్త ఆ దీనస్థితికి కన్నీళ్లు కార్చింది. మూడు ముళ్ల బంధమేర్పరచుకున్నందుకు యిక తన శేష జీవితం ఆయన కోసమే' అనుకుంది.

అతన్ని యింట్లోకి రానిచ్చి, ఆదరించటం కొడుకైన శేఖరం మొదట యిష్టపడ లేదు. ఎంతసేపూ అతనికి పిల్లలకోసం తపించే తండ్రికి, తన తండ్రికీ పోలికలెంచి జేరీజు వేసుకోవటంలో సరిపోయింది. తన తండ్రి పట్ల విముఖతే మిగిలిపోయింది.

"సరిగా చదువు చెప్పించాడా? మంచి బట్టలు కొనిపెట్టాడా? నోరారా 'బాబా' అని పిలిచాడా? ఒడిలోకి తీసుకున్నాడా? కోపంవచ్చి కొట్టడంతప్ప మరేమిచేయలేదు. ఎందుకు, ఎందుకు కన్నాడు తనని? హుం. తాను కావాలనా, కాదు, కామ వాంఛకు ప్రతిఫలంగా తాను పుట్టాడంతే. ఇలాంటి మనిషిని తండ్రిగా తానెలా భావించ గలడు! చిన్ననాటి నుంచీ మనసులో పుట్టి, వయసుతోపాటు పెరిగాద్వా! ఉన్నట్టుండి యిప్పుడు రమ్మంటే ఎలావస్తుంది ప్రేమ? ఎక్కడినుంచి వస్తుంది? తనతో పెరిగేది తండ్రిపట్ల ద్వేషం మాత్రమే!

కానీ, కానీ—కనీసం యీ నాలుగురాళ్ళు సంపాదించి, తనకంటూ వో యిల్లూ తన మనుషులను ఏర్పఱచు కునేదాకా, తనకోసం తల్లిగా తండ్రిగా కూడా పాటుపడ్డ 'అమ్మ' కోసం తాను చివరికి తలవంచక తప్పడం లేదు.

"నాయనా శేఖరం; ఆయన రక్తం పంచుకు పుట్టిన ఆయన బిడ్డవి. వద్దను కుంటే తెగేబంధం కాదురా యిది. నీధర్మం నీవు చేయాలి" అని బంధం, గంధం అని తనకు హితోపదేశం చేసింది.

కానీ తనకీ బంధం బలవంతంగా తాళ్లతో బంధించినంత బాధగావుంది! మనసు లేని మనిషికి బాధ్యత లెరగని తండ్రికి కొడుకుగా పుట్టినందుకు, తానూ వో జులాయిగా తయారై వుంటె, యిప్పుడిలాంటి బాధే లేక పోను! కానీ, వో పుత్తమురాలి పెంపకంలో తన మనసు సున్నితమై, ప్రతి చిన్న దానికీ అమితంగా నలిగి పోతూంది!

భార్యా భర్తలు బాబుని డాక్టరుకి చూపించి, మందులు తీసుకొచ్చారు.

"బాబూ, నాన్నగారికి మందు తేలేదురా?" అడుగుతున్న సీతమ్మ కంఠంలో ఎక్కడో నిరాశ!

శేఖరం విననట్టు వూరుకున్నాడు.

"విన్నేరా శేఖరం" ఆతృత ఎక్కువై, కంఠం పెద్దదైంది సీతమ్మకు.

"ఏమమ్మా" అన్నాడు తలెత్తుకుని.

"ఎందుకూ?"

"నాదగ్గర వున్నది కాస్త డబ్బే. ఎంత మందికి మందు లిప్పించ గలను?" ఆలోచిస్తే, శేఖరం అన్న ఆ రెండు మాటల్లో ఎంతో నిజం, ఎన్నో అర్థాలు నిండి వున్నాయి

కానీ, సీతమ్మ కిప్పుడు ఆలోచించే శక్తి లేదు.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యుల వారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్,

వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్త ప్రయోగం వరములబల హీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము పుంసరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.
రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

ఫోటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు
పై రెండు పనులను మీ ఇంటివద్ద నేర్చుకొని మీరు మీ సొంత పరిశ్రమను ఆరంభించండి. వాటియొక్క సులభ పద్ధతులు మీరు స్వల్ప పెట్టుబడితో మంచి లాభము పొందుటకు సహాయ పడగలవు. ఇంగ్లీషు, హిందీ మరియు తమిళములో నేర్పబడును. ప్రాస్పెక్టసు కొరకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:
KALAIMATHI NILAYAM (A S.)
Nanjai Thalaiyur - 639204
TAMILNADU


1978లో
మీ అదృష్టం
ఒక పోస్టు కార్డుపై మీకు బాగా యిష్టమైన పువ్వు పేరు వ్రాసి పంపితే నేను రాబోయే పన్నెండు నెలలలోను మీ ఉద్యోగం, ఆరోగ్యం, ఐశ్వర్యం, వివాహం, భార్య, పిల్లలు, ప్రేమ కలాపాలు, లాటరీ అన్ని ఒడిదుడుకులను గుర్తించి సంవత్సర ఫలం వ్రాసి రు. 2.25 లకు వి. పి. ద్వారా పంపుతాము. పోస్టేజి అదనం. దుష్టగ్రహ దోషం తొలగించబడుతుంది. మీకు పూర్తి సంతృప్తి.
PT. HEM RAJ SHARMA,
Raj Jyotishi (APK-2)
KARTARPUR - 144801 (Pb.)

# ఋ ణ ం

"ఎవరికైనా అడక్క పోయావురా" అంది వింతగా!

శేఖరం తల్లిని బాధగా చూశాడు.

"అమ్మా, కన్నతల్లివి. నువ్వు నన్ను అప్పుల పాలు చెయకమ్మా" అలా అనేసినందుకు అతని మనసు నలుగుతూంది. కానీ, ప్రయత్నించినా అతనికి మృదువైన మాటలు రావటంలేదు.

"ఎవరికోసమో కాదు శేఖరం, మీ నాన్న కోసం" పదిసార్లు అదేమాట వుచ్చరించి, అతనిలో లేని మమతాను బంధాల్ని అతని బుర్ర కెక్కించాలన్న ప్రయత్నంలా వుంది సీతమ్మది.

శేఖరానికి అసహనం పెరిగిపోయింది.

"నాకా భావం లేదమ్మా" అనేశాడు గబుక్కున.

"శేఖరం!" సీతమ్మ కంఠం వణికింది. మరుక్షణం, కొడుకు యీ ధిక్కారానికి, ఆమెలో వో పట్టుదల పుట్టింది. "నా కొడుకు నేను గీచిన గీత దాటటానికి వీల్లే" దన్న నిశ్చయం పుట్టింది.

"పోనీ, నీ తల్లి కోసమైనా, ఆమె పసుపు కుంకుమలను నిలపటానికైనా ... నువ్వావని చేయలేవా? అంతగా యిష్టం లేకపోతే, నేను పసుపు త్రాడు కట్టుకుంటాను- యీ నా మంగళ సూత్రాలని పట్టుకెళ్లి అమ్మి, డబ్బుతే" అది ఆమె ఆజ్ఞలాగ కంఠం స్పష్టంగా పలుకుతున్నా, ఎందుకో, ఏ మూల దాగిన బాధో ఆమె కన్నుల్లో నీటిని కూడ నింపింది.

శేఖరం చలించాడు!

"అమ్మా! ఏమిటా మాటలు. నీ కొడుకు అంతటి నీచుడు కాలేడమ్మా, నాకూ మనసుందనే మాట మర్చిపోకు. కాకపోతే, కష్టాలు ఒక్కుమ్మడిగా వచ్చినప్పుడు, రెండూ తన బాధ్యతలే అయినా, రెంటిలో ఏది ముఖ్యమో చూసుకుంటాడు. బలహీనుడు. అలాగే నేనూ ఆలోచించాను కానీ, నీలో యింత క్రోధాగ్నిని రేపుతాననుకోలేదు. నీ అభిమత మిదే అయితే, ఒక్కరోజు గడువివ్వు, తల తాకట్టు పెట్టి అయినా డబ్బు తెస్తాను."

ఆ మాటలు పూర్తిచేసి, జోళ్లు తొడుక్కుని బైటికి వెళ్లిపోయాడు శేఖరం.

ఎక్కడో గడియారం తొమ్మిది గంటలు కొట్టింది.

సీతమ్మ నోట మాటరాక, మూగదై పోయింది.

భర్త రాక కోసం ఎదురు చూస్తూ, మరో గంట గడిపేసింది శాంత.

* * *

మర్నాడు శేఖరం, తల్లిని పిల్చి ఆమె చేతిలో కొన్ని మందులు, కొంత డబ్బు పెట్టాడు.

"అమ్మా, సాయంత్రం డాక్టరుగారొచ్చి, నాన్నగార్ని పరీక్ష చేసి చూస్తానన్నారు" అన్నాడు.

శేఖరం చాల నిర్లిప్తంగా వున్నాడు. కానీ, కొడుకులో వచ్చిన యీ మార్పుకి సీతమ్మ మనసు ఎంతో సంతోషించింది. ఎన్నేళ్ళకో తండ్రిని 'నాన్నా' అన్నాడు. అదృష్టానికి, ఆనందానికీ నోచుకోని తాను యివ్వాళ ఎంతో అదృష్టవంతురాలిలా ఆనంద బాష్పాలు రాల్చింది.

"నిన్నటి దినం తెలియని ఆవేశంతో వాణ్ణి ఎన్ని మాటలన్నాను. ఎంత అప్పు చేశాడో, ఏమో" అని కొడుకుని తలుచుకుని బాధ పడింది

కొడుకు చెప్పినట్టుగా, భర్తకి, ఆ రోజు ఆ మందులు పట్టించింది. సాయంత్రం శేఖరంతో పాటు, డాక్టరు యింటికొచ్చి, సీతాపతిని చూశాడు. ధైర్యం చిక్కినదానిలా, ఆనందించింది సీతమ్మ.

అందరి ముందూ "ఫరవాలేదు" అన్నాడు కానీ "యిక యీయనకు వైద్యం చేయటం అనవసరం" అని, చాటుగా శేఖరంతో అన్నాడు.

తనకిది ముందరే తెలిసిన విషయం లాగ శేఖరం మామూలుగా వుండి పోయాడు. ఇదొక "ఋణా"ను బంధంగా భావించాడు.

మర్నాడుదయాని కల్లా సీతాపతి పరమపదించారు. పాపం, యీ పిడుగుపాటుకి వోర్చుకోలేని సీతమ్మ కృంగిపోయింది.

"తల్లి ఋణం తీర్చుకున్నానని, కాస్త తేలికపడిన శేఖరాన్ని గదిలో చిన్న బల్లమీద మూడు భాగాలకు పైగా మిగిలి పోయున్న మందు సీసాలు వెక్కిరించాయి. ఏమీ చేయలేని "ఋణగ్రస్థు"డి(డా)లా నిలచి పోయాడు శేఖరం.